## 78. (168)

### “వారు సైన్యములకధిపతియగు యెహోవా–పరిశుద్ధుడు, పరిశుద్ధుడు” యెషయ 6:3

పల్లవి: దూతగణములెల్ల ఆరాధించిరిగా పరిశుద్ధుడు సైన్యముల యెహోవని

అ॥ప॥ఇహపరములలో ఆయన మహిమ నిండియున్నదని గానము చేసిరి (2)

1. నిష్కళంకమైనది నీ కనుదృష్టి నీవు చూడలేవుగా దుష్టత్వమును
   దూరస్థులమైన మమ్ము నీ రక్తముతో చేరదీసి చేర్చుకున్న స్వామి స్తోత్రము ॥దూత॥
2. నా హృదయమునందు శుద్ధి కలిగించితివి నిన్ను చూచె నిరీక్షణ నా కొసగితివి
   పెన్నుగా నీ పరిశుద్ధత నొసగిన దేవా ఘనముగాను పొగడెదను పావన ప్రభువా॥దూత॥
3. పాపముతో పతనమైన నా దేహమును పరిశుద్ధాలయముగాను చేసికొంటివి
   పరిశుద్ధ స్వాస్థ్యమునకు నన్ను పిలిచిన సర్వోన్నతుడా నిన్ను స్తుతియించెదను ॥దూత॥
4. నీ రక్తముచేత నాకు కలిగించితివి నిర్భయంబుగాను పరిశుద్ధ స్థలములో
   ప్రవేశింపజేసియున్న ప్రియయేసువా పూజించెద నిన్ను నాదు జీవితమంతా ॥దూత॥
5. పరలోకపు తండ్రి నీవు పరిపూర్ణుడవు పరిపూర్ణత యందు నన్ను నడిపించితివి
   సమస్తమును చేయుటకు బలపరచితివి సమాధానకర్త నీకే వందన స్తుతులు ॥దూత॥